SK1 one NEWS HD
సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
RNI APTEL / 2018/76380
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 47 | పేజీలు : 08, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 08-05-2026

★సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టే ప్రభుత్వ విధానమని ప్రకటించిన సీఎం

★రాష్ట్ర అభివృద్ధిలో దేశానికి బెంచ్‌మార్క్‌గా నిలవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం

★ఫైళ్లు కదలడం కాదు, ఫలితాలు కదలాలంటూ పాలనలో వేగంపై స్పష్టత

★గత ప్రభుత్వం నుంచి రూ.9.74 లక్షల కోట్ల అప్పులు వారసత్వంగా వచ్చాయని వెల్లడి

★రూ.23 లక్షల కోట్ల ఒప్పందాలతో ఏపీకి గూగుల్, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి దిగ్గజ సంస్థలు

★గత పాలకుల నుంచి రూ. 9.74 లక్షల కోట్ల అప్పులు ప్రభుత్వానికి సంక్రమించాయి.

★94 కేంద్ర పథకాల నుంచి రూ.10 వేల కోట్లను గత ప్రభుత్వం డైవర్ట్ చేసింది.

★రూ.1.30 లక్షల కోట్ల చెల్లించాల్సిన బిల్లులు కూడా గత పాలకులు మనపై రుద్దారు.

★గతంలో డెలివరీ లీకేజిలు ఎక్కువగా ఉండేవి... ఇప్పుడు డీబీటీ ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి నిధులు వెళ్తున్నాయి.

### బెంచ్ మార్క్ సెట్ చేసేలా ఏపీ
# అభివృద్ధి చెందాలి

**పరిపాలనలో మరింత సమర్ధతే లక్ష్యం..**

**ఏపీ కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు**

**ప్రజా ప్రతినిధులు-అధికారుల కలయికే ప్రభుత్వం.**

**ప్రజాస్వామ్యంలో సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత.**




రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడారు... ఇప్పుడు ఏం మాట్లాడుకుంటున్నారు అనే దానికి ఈ అవార్డు ఉదాహరణ. మంత్రులు, సీఎస్ మొదలుకుని... గ్రామ స్థాయి అధికారి వరకు పని చేయడం వల్లే ఈ అవార్డు దక్కింది.ప్రజల సంతృప్తి స్థాయిని కొలమానంగా పెట్టుకుని పాలన అందిస్తున్నాం .ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతి సచివాలయంలో రెండు రోజుల పాటు జరిగే కలెక్టర్ల సదస్సు మిగతా 2లో

### నిడదవోలుకు ఆధ్యాత్మిక శోభ..
# ఆలయాల అభివృద్ధికి భారీ ఊతం

నిడదవోలు నియోజకవర్గంలో ఆధ్యాత్మిక అభివృద్ధికి కొత్త ఊపు వచ్చింది.
ఈ ప్రాంతంలోని పుణ్యక్షేత్రాలు, దేవాలయాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది.
ఈ క్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో పలు ఆలయాల అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు లభించాయి.
దీంతో నియోజకవర్గంలోని భక్తులకు మెరుగైన ఆధ్యాత్మిక వాతావరణం, ఆలయాల్లో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.



నిడదవోలు నియోజకవర్గంలో ఆధ్యాత్మిక అభివృద్ధికి కొత్త ఊపు వచ్చింది. ఈ ప్రాంతంలోని పుణ్యక్షేత్రాలు, దేవాలయాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో పలు ఆలయాల అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు లభించాయి. దీంతో నియోజకవర్గంలోని భక్తులకు మెరుగైన ఆధ్యాత్మిక వాతావరణం, మిగతా 2లో

### బ్రిటీష్ పాలకులను ఎదురించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు



❄రవీంద్రనాథ్ ఠాగూర్‌కు వైఎస్ జగన్ నివాళి

❄అల్లూరి సీతారామరాజుకు వైఎస్ జగన్ నివాళి

❄విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుకు వైఎస్ జగన్ నివాళులు అర్పించారు.

❄మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్‌కు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు.

❄"దేశ స్వాతంత్ర్య పోరాటంలో జన గణ మనతో జాతీయ స్ఫూర్తిని రగిలించిన విశ్వకవి, భారత దేశం నుంచి నోబెల్ బహుమతిని అందుకున్న తొలి వ్యక్తి రవీంద్రనాథ్ ఠాగూర్.

మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్‌కు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. "దేశ స్వాతంత్ర్య పోరాటంలో జన గణ మనతో జాతీయ స్ఫూర్తిని మిగతా 2లో

# కూటమి పాలనలో 'అన్నదాత' విలవిల.

**పుష్కర ఏర్పాట్లలో అడుగడుగునా నిర్లక్ష్యం**

● రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో అన్నదాతను నిలువునా ముంచేసిందని, ఎన్నికల ముందు ఇచ్చిన పెట్టుబడి సాయం హామీని తుంగలో తొక్కి ప్రతి రైతుకు రూ.52 వేల చొప్పున బాకీ పడిందని మాజీ ఎంపీ మార్గాని భరత్ ధ్వజమెత్తారు.

● చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో అన్నదాతను నిలువునా ముంచేసిందని, ఎన్నికల ముందు ఇచ్చిన పెట్టుబడి సాయం హామీని తుంగలో తొక్కి ప్రతి రైతుకు రూ.52 వేల చొప్పున బాకీ పడిందని మాజీ ఎంపీ మార్గాని భరత్ ధ్వజమెత్తారు. రాజమండ్రి లోని పార్టీ కార్యాలయంలో జరిగిన మిగతా 2లో

### అధిష్ఠానం ఏ నిర్ణయం
# తీసుకున్నా కట్టుబడి ఉంటా

**పిఠాపురంలో కమిటీ వేయమని నేనే అడిగా**

● పిఠాపురం టీడీపీ ఇంఛార్జ్ బాధ్యతల నుంచి మాజీ ఎమ్మెల్యే వర్మ తొలగింపు

● నియోజకవర్గ పార్టీ వ్యవహారాల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు అధిష్ఠానం కసరత్తు

● మీడియా సమావేశంలో భావోద్వేగానికి లోనై కన్నీటి పర్యంతమైన వర్మ

● కూటమిలో ఇబ్బందులు రాకుండా తానే కమిటీని కోరానని వర్మ వెల్లడి



పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో చోటుచేసుకుంటున్న తాజా రాజకీయ పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తన నియోజకవర్గ మిగతా 2లో

### విజయ్‌ని సీఎం కాకుండా అడ్డుకోవడం అంటే ప్రజా తీర్పుని అగౌరవ పర్చడమే



⌘తమిళనాడులో అతిపెద్ద పార్టీగా నిలిచిన విజయ్ టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించని గవర్నర్

⌘గవర్నర్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన నటుడు, ఎంపీ కమల్ హాసన్

⌘ప్రజా తీర్పును గౌరవించకపోవడం రాష్ట్రానికి జరిగిన అవమానమని వ్యాఖ్య

తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం నెలకొన్న రాజకీయ మిగతా 2లో

# ఘోర రోడ్డు ప్రమాదం.. 16 మంది సజీవ దహనం..

● ఇండోనేషియాలో ఘోర రోడ్డు ప్రమాదంచోటుచేసుకుంది.

● ఓ ప్యాసింజర్ బస్సు, ఆయిల్ ట్యాంకర్ ట్రక్ ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో భారీ ఎత్తున మంటలు చెలరేగడంతో 16 మంది సజీవదహనమయ్యారు.



ఇండోనేషియాలో ఘోర రోడ్డు ప్రమాదంచోటుచేసుకుంది. ఓ ప్యాసింజర్ బస్సు, ఆయిల్ ట్యాంకర్ ట్రక్ ఢీకొన్నాయి. మిగతా 2లో

# "ఒప్పందానికి రండి.. లేదంటే బాంబుల వర్షమే"

● అమెరికా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ముగియాలంటే ఇరాన్ తమతో ఒప్పందం కుదుర్చుకోవాలని డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు.

● ఈ మేరకు ఆయన 'ట్రూత్ సోషల్' వేదికగా ఘాటు పోస్ట్ పెట్టారు.



అమెరికా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ముగియాలంటే ఇరాన్ తమతో ఒప్పందం కుదుర్చుకోవాలని డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. మిగతా 2లో

### భూ వివాదాల్లేని రాష్ట్రంగా
# ఏపీని తయారు చేస్తాం



❖బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ అభినందనలు తెలియజేశారు.

❖సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మంత్రి ప్రసంగిస్తూ.. రాష్ట్రాన్ని గత పాలకులు విధ్వంసం చేసినా.. పునర్నిర్మించుకుంటున్నామని తెలిపారు.

బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ అభినందనలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో మిగతా 2లో

➤'ఇండియాస్ కూల్ క్యాపిటల్‌గా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది

➤తొమ్మిది ప్రముఖ ఏసీ తయారీ సంస్థలతో వచ్చే ఏడాదికి దేశంలోనే ఏసీల ఉత్పత్తిలో 60 శాతం రాష్ట్రం నుంచే జరుగుతుంది.

➤2028 నాటికి ఇది 80 శాతానికి చేరుతుంది. ఇది వృద్ధి మాత్రమే కాదు.. గ్లోబల్ పోటీ సామర్థ్యం.

➤మనందరం కలిస్తే ఇది వంద శాతానికి చేరుతుంది' అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు.

➤తిరుపతి జిల్లా శ్రీసిటీ పారిశ్రామికవాడలో అమెరికాకు చెందిన ఎయిర్ కండిషనర్ తయారీ దిగ్గజ సంస్థ 'క్యారియర్' ఏసీ తయారీ యూనిట్‌కు ఆ సంస్థ ఛైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్.గిట్లిన్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.

బుధవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో భారీగా పెట్టుబడులకు ఆమోదముద్ర వేసింది. అందులో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కూడా ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీకి రాబోతోందంటూ ఇన్‌డైరెక్ట్‌గా ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది.:-మంత్రి లోకేశ్

# ఆంధ్ర.. 'కూల్' క్యాపిటల్!

**శ్రీసిటీ ఉత్పాదక హబ్..**

**'ఏపీకి ఎవరొస్తున్నారో తెలుసా'?.. లోకేశ్ ఆసక్తికర పోస్ట్**



తొమ్మిది ప్రముఖ ఏసీ తయారీ సంస్థలతో వచ్చే ఏడాదికి దేశంలోనే ఏసీల ఉత్పత్తిలో 60 శాతం రాష్ట్రం నుంచే జరుగుతుంది. 2028 నాటికి ఇది 80 శాతానికి చేరుతుంది. ఇది వృద్ధి మాత్రమే కాదు.. గ్లోబల్ పోటీ సామర్థ్యం. మనందరం కలిస్తే ఇది వంద శాతానికి చేరుతుంది' అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. తిరుపతి జిల్లా శ్రీసిటీ

'ఇండియాస్ కూల్ క్యాపిటల్‌గా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు సంపాదించు కుంది. పారిశ్రామికవాడలో అమెరికాకు చెందిన ఎయిర్ కండిషనర్ తయారీ మిగతా 2లో

# చంద్రబాబు చెప్పేవి సొల్లు కబుర్లు



▶▶ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ఆందోళనలు నిర్వహిస్తున్నా ఏపీ సర్కారు పట్టించుకోవడం లేదు.

▶▶చంద్రబాబు వరుసబెట్టి కలెక్టర్‌లతో కాన్ఫరెన్సులు నిర్వహిస్తున్నారని, కాన్ఫరెన్సుల్లో ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప చేతలు శూన్యమని విమర్శించారు.

ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ఆందోళనలు నిర్వహిస్తున్నా మిగతా 2లో

## ఘోర రోడ్డు ప్రమాదం.. 16 మంది సజీవ దహనం..

ఈ దుర్ఘటనలో భారీ ఎత్తున మంటలు చెలరేగడంతో 16 మంది సజీవదహనమయ్యారు. మధ్యాహ్నం సుమత్రా ఐలాండ్లో ఈ విషాద ఘటన జరిగింది. ఇక వివరాల్లోకి వెళ్తే.. లుబుక్లింగ్గౌ నగరం నుంచి జాంబీకి వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సులో మంటలు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ ప్రమాదాన్ని నివారించే క్రమంలో బస్సును కుడి వైపునకు మళ్లించారు. అదే సమయంలో ఎదురుగా వేగంగా వస్తున్న ఓ ఆయిల్ ట్యాంకర్ ట్రక్ బస్సును ఢీకొంది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 13 మంది ప్రయాణికులు, బస్సు డ్రైవర్, ట్యాంకర్ డ్రైవర్, ఆయన సహాయకుడు సజీవ దహనమయ్యారు. మొత్తం 16 మంది మృతి చెందగా నలుగురు ప్రాణాలతో బయటపడ్డారు. వీళ్లలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే ఛాన్స్ ఉందని స్థానిక విపత్తు నిర్వహణ సంస్థ అధికారి ముగోనో తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రమాదం జరిగిన చోట బస్సు, ఆయిల్ ట్యాంకర్ పూర్తిగా కాలిపోయాయి. ఇండోనేషియాలో సరైన భద్రతా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల లేకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అక్కడి స్థానికులు చెబుతున్నారు. గత వారం కూడా జకర్తా సమీపంలో జరిగిన రైలు ప్రమాదంలో 15 మంది మహిళా ప్రయాణికులు మృతి చెందారు.

## "ఒప్పందానికి రండి.. లేదంటే బాంబుల వర్షమే"

ఈ మేరకు ఆయన 'ట్రూత్ సోషల్' వేదికగా ఘాటు పోస్ట్ పెట్టారు. ఒకవేళ ఇరాన్ అంగీకరిస్తే అందరితో పాటు ఆ దేశానికి కూడా హర్మూజ్ జలసంధి గుండా రాకపోకలకు అనుమతి ఇస్తామని తెలిపారు. చర్చలు విఫలమైతే మాత్రం మళ్లీ బాంబు దాడులు మొదలవుతాయని, ఈసారి అవి మునుపటి కంటే అత్యంత భీకరంగా, తీవ్ర స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా, ఇరాన్లు ఒక ప్రాథమిక అంగీకారానికి వస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా సంస్థ 'యాక్సియోస్' (Axios) వెల్లడించింది. ఈ ఒప్పందంలో ప్రధానంగా మూడు అంశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అణు కార్యక్రమాలను తాత్కాలికంగా నిషేధించడానికి ఇరాన్ అంగీకరించడం. హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఉన్న ఆంక్షలను అమెరికా తొలగించడం. విదేశాల్లో స్తంభించిపోయిన ఇరాన్ నిధులను విడుదల చేయడానికి అమెరికా సుముఖత వ్యక్తం చేయడం. ఒకవైపు చర్చలు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ, ట్రంప్ మాత్రం యుద్ధం ఇంకా ముగియలేదని సంకేతాలిస్తున్నారు.

## బ్రిటీష్ పాలకులను ఎదురించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు

రగిలించిన విశ్వకవి, భారత దేశం నుంచి నోబెల్ బహుమతిని అందుకున్న తొలి వ్యక్తి రవీంద్రనాథ్ ఠాగూర్. తన సాహిత్యం, మానవతా విలువలతో భారతీయ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడు ఆయన. నేడు రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా ఆ మహాకవికి నివాళులు" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుకు వైఎస్ జగన్ నివాళులు అర్పించారు. గిరిజనుల హక్కులు, వారి ఆత్మగౌరవం కోసం ప్రాణాలొడ్డి, బ్రిటీష్ పాలకులను ఎదురించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. స్వరాజ్య సాధన కోసం ఆ సమరయోధుడు సాగించిన పోరాటాన్ని స్మరించుకుంటూ మన్యం జిల్లాకు ఆయన పేరు పెట్టి గౌరవించుకున్నామని గుర్తుచేశారు. నేడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు వైఎస్ జగన్ పేర్కొన్నారు.

### గిరిజనులను సంఘటితం చేసి..

అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవకారుడు. ఆయన 1897, జూలై 4 న ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో జన్మించారు. విశాఖపట్నం, గోదావరి జిల్లాల ఏజెన్సీ ప్రాంతంలో (మన్యం) గిరిజనులను సంఘటితం చేసి, వారి హక్కుల కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా 1922లో 'రంపా తిరుగుబాటు' చేపట్టారు. చింతపల్లి తదితర పోలీస్ స్టేషన్లపై దాడులు చేసి, ఆయుధాలను చేజిక్కించుకున్నారు. మన్య ప్రజలు ఆయనను 'మన్యం వీరుడు' అని ప్రేమగా పిలుచుకుంటారు. బ్రిటీషర్లు ఆయనను పట్టుకోవడానికి పదివేల రూపాయల బహుమానం ప్రకటించారు. చివరకు 1924, మే 7న చింతపల్లి అడవుల్లో ఆంగ్లేయులు ఆయనను చెట్టుకు కట్టి కాల్చి చంపారు.

## విజయ్‌ని సీఎం కాకుండా అడ్డుకోవడం అంటే ప్రజా తీర్పుని అగౌరవ పర్చడమే

సంక్షోభంపై ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధ్యక్షుడు, ఎంపీ కమల్ హాసన్ తీవ్రంగా స్పందించారు. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ 108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇది ప్రజా తీర్పును అగౌరవపరచడమేనని, రాష్ట్రానికి జరిగిన అవమానమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు. "తమిళనాడు శాసనసభ ఎన్నికలలో ఏ ఒక్క పార్టీకీ ప్రజలు స్పష్టమైన మెజారిటీ ఇవ్వలేదు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటి ఫలితం రావడం ఇదే తొలిసారి. 'ప్రజల తీర్పును గౌరవిస్తాం, బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ఉంటాం' అని నా సోదరుడు ఎంకే స్టాలిన్ ప్రకటించడం ఆయన రాజకీయ పరిపక్వతకు నిదర్శనం. ఆయనను నేను గౌరవిస్తున్నాను. ఇప్పుడు రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు కూడా తమ విధిని నిర్వర్తించాలి. ఇది డిమాండ్ కాదు, వారి రాజ్యాంగపరమైన బాధ్యతను గుర్తుచేయడం మాత్రమే" అని కమల్ హాసన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. విజయ్ పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించకపోవడంపై కమల్ హాసన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

## భూ వివాదాల్లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం

జరుగుతున్న 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మంత్రి ప్రసంగిస్తూ.. రాష్ట్రాన్ని గత పాలకులు విధ్వంసం చేసినా.. పునర్నిర్మించుకుంటున్నామని తెలిపారు. భూ సంబంధిత అంశాల్లో సంస్కరణలు తీసుకువచ్చామని.. అడంగల్లు, పాస్ పుస్తకాలు వేగంగా అందిస్తున్నామని చెప్పారు. 1.37 లక్షల ఎకరాలు 22ఏ నుంచి తొలగించామని మంత్రి వివరించారురిజిస్ట్రేషన్ శాఖను సిటిజెన్ ఫ్రెండ్లీగా తయారు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ సర్వీసులు ఒకటే ప్లాట్ ఫాంపైకి తీసుకురావాలని నిర్ణయించామన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియను వేగంగా చేపడుతున్నామని చెప్పారు. రీసర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి భూ వివాదాల్లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తామని వెల్లడించారు. రాష్ట్రం నుంచి సింగపూర్ దేశానికి అధ్యయనం కోసం వెళ్లామని.. పాలనాపరమైన అంశాలను చాలా నేర్చుకున్నామని అన్నారు. సింగపూర్ దేశంలో ప్రెసిషన్, ఇంటిగ్రేషన్, సైన్స్‌ను పాలనలో ఇంటిగ్రేట్ చేశారన్నారు. గవర్నెన్సు అంటే టీమ్ వర్క్‌గా పని చేస్తున్న విధానం సింగపూర్‌లో ఉందని... ఏపీలోనూ ఇదే అంశాన్ని సీఎం పదేపదే చెబుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారునిర్దేశించుకున్న లక్ష్యాలను రీ-ఫోకస్ చేసేందుకు కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఉపకరిస్తోందని సీఎస్ సాయిప్రసాద్ అన్నారు. సుపరిపాలనతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నది ప్రభుత్వ విధానమని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు- సర్వీస్ డెలివరీ అనేది అత్యంత కీలకమైన అంశమని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి నిర్దేశించిన 10 సూత్రాల ఆధారంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారమవుతుందన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయగలమని తెలిపారు. స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తేనే అభివృద్ధి, స్వయం సమృద్ధి సాధించగలమన్నారు. విద్య, వైద్యం లాంటి సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా ప్రజలకు అందించాలన్నారు. సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్తూ నిర్ణయాలు తీసుకోవటంలో ఎలాంటి సంకోచం ఉండకూడదని సీఎస్ సాయి ప్రసాద్ పేర్కొన్నారు.

## చంద్రబాబు చెప్పేవి సొల్లు కబుర్లు

ఏపీ సర్కారు పట్టించుకోవడం లేదు. దీనిపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ గురువారం తాడేపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. చంద్రబాబు వరుసబెట్టి కలెక్టర్‌లతో కాన్ఫరెన్సులు నిర్వహిస్తున్నారని, కాన్ఫరెన్సుల్లో ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప చేతలు శూన్యమని విమర్శించారు. 'రైతులు ధాన్యం కొనాలని మొత్తుకుంటుంటే గోనె సంచులు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. రైతులను ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో చంద్రబాబు చెప్పేవి సొల్లు కబుర్లు. అకాల వర్షాలు పడుతుంటే కలెక్టర్లను రైతులను అండగా పంపాలి. కానీ విజయవాడ పిలిచి కాన్ఫరెన్స్ ల పేరుతో సొల్లు మాటలు చెప్తున్నారు. ఏడుసార్లు కలెక్టర్ల సమావేశాలు పెట్టి రైతులకు ఏం న్యాయం చేశారు? గిట్టుబాటు ధరల్లేక రైతులు అల్లాడుతుంటే పట్టించుకోవటం లేదు. మార్కెట్ యార్డుల్లో రైతుల కష్టాలు చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయి. కలెక్టర్లతో రైతుల కష్టాలు చూడామని చంద్రబాబు చెప్పాలి. కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని కొనాలి. రైతులు కష్టాలు పడుతుంటే వ్యవసాయ శాఖ మంత్రి సింగపూర్ లో తిరుగుతున్నారు. చేసిన లక్షల కోట్లు అప్పులు ఏమయ్యాయి? రైతులకు గానీ, ఇతర ఏ వర్గానికైనా మేలు చేశారా? కనీసం ఆరోగ్యశ్రీ బకాయిలయినా తీర్చారా? సినిమా డైలాగులు చెప్పటం తప్ప చంద్రబాబు ఇంకేం చేస్తున్నారు? సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండానే సూపర్ సక్సెస్ అని ఎలా అంటారు? సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్. రైతులు అల్లాడి పోతుంటే కాన్ఫరెన్స్ లో సొల్లు కబుర్లు ఎందుకు? అకాల వర్షాలతో రైతులు కష్టపడుతుంటే కలెక్టర్లను విజయవాడ పిలిచి మీటింగులు ఎందుకు? ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజా సమస్యలను గాలికొదిలేసి దోపిడీ పనిలో ఉన్నారు" అని ప్రశ్నించారు.

# బెంచ్ మార్క్ సెట్ చేసేలా ఏపీ అభివృద్ధి చెందాలి

అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా 'బిజినెస్ రిఫార్మర్' అవార్డును దక్కించుకున్న ముఖ్యమంత్రికి మంత్రులు, కలెక్టర్లు మరియు ఉన్నతాధికారులు ఘనంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని తాము ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చే క్రమంలో, పరిపాలనలో ప్రభుత్వ సమర్థతను పెంచడం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రూ.9.74 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించిందని, దీనివల్ల కేంద్రం రాష్ట్రానికి రావాల్సిన నిధులను నిలిపివేసిందని మండిపడ్డారు. పారదర్శకత లేని పాలన వల్ల రాష్ట్రానికి చేకూరిన నష్టాన్ని వివరిస్తూ, సరిగ్గా పరిపాలించకపోతే ప్రజలు తిరస్కరిస్తారనే విషయం గత ఎన్నికల తీర్పుతో స్పష్టమైందని అధికారులకు గుర్తుచేశారు. ప్రభుత్వ పనితీరుకు ప్రజల సంతృప్తే అసలైన కొలమానమని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అధికారులు అందించే ప్రతి సేవలోనూ సామాన్యుడికి మేలు జరగాలని, అప్పుడే ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు తాను, పవన్ కళ్యాణ్ కట్టుబడి ఉన్నామని, అందుకు కలెక్టర్లు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. ప్రజా అవసరాలే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత కావాలని ఆయన నొక్కి చెప్పారు. ఈ సదస్సులో భాగంగా పది కీలక సూత్రాలు, జిల్లాల వారీగా జీఎస్డీపీ వృద్ధి రేటు, కేంద్ర పథకాల అమలుపై సుదీర్ఘంగా సమీక్ష జరగనుంది. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, కంపెనీల ఏర్పాటు (గ్రౌండింగ్), పెండింగ్‌లో ఉన్న దస్త్రాల (ఫైల్స్) క్లియరెన్స్‌పై ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వనున్నారు. అలాగే.. మంత్రుల బృందం ఇటీవల సింగపూర్ పర్యటనలో అధ్యయనం చేసిన ఉత్తమ పాలనా పద్ధతులను కూడా ఈ సమావేశంలో వివరించనున్నారు. సంక్షేమం అభివృద్ధి, సంపద సృష్టి.. ఈ మూడూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని, ఈ ఔ-ఔజ సైకిల్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లడం ద్వారానే రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పాలనలో వేగం పెంచి, అభివృద్ధిలో సరికొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. అమరావతి సచివాలయంలో గురువారం ప్రారంభమైన రెండు రోజుల 7వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్ ప్రగతికి స్పష్టమైన మార్గసూచీని ఆవిష్కరించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావిస్తూ, "గత పాలకుల నుంచి రూ.9.74 లక్షల కోట్ల అప్పులు, రూ.1.30 లక్షల కోట్ల పెండింగ్ బిల్లులు మనకు వారసత్వంగా సంక్రమించాయి. 94 కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి రూ.10 వేల కోట్లను గత ప్రభుత్వం దారి మళ్లించింది. వారి నిర్వాకం వల్ల రాష్ట్రం గుంతలమయమైన రోడ్లతో విధ్వంసమైంది. అలాంటి క్లిష్ట పరిస్థితుల నుంచి అందరి సహకారంతో గట్టెక్కి, వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టగలిగాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

అభివృద్ధి, సంపదతోనే సంక్షేమం

డబ్బులు లేవని చెప్పడం కాదని, వినూత్నంగా ఆలోచించి సంపద సృష్టించడంపై దృష్టి పెట్టాలని సీఎం పిలుపునిచ్చారు. "వెల్ఫేర్, డెవలప్‌మెంట్, వెల్త్ క్రియేషన్ అనేది ఒక సైకిల్ లాంటిది. అభివృద్ధి లేకుండా సంపద లేదు. సంపద లేకుండా సంక్షేమం లేదు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు భద్రత, భరోసా కల్పించాం. ఇప్పుడు పారిశ్రామిక ప్రగతి ద్వారా ఆర్థిక ప్రమాణాలు పెంచుతున్నాం" అని ఆయన తెలిపారు. 26 కొత్త పారిశ్రామిక విధానాలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీపై నమ్మకాన్ని కల్పించామని అన్నారు. "కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ నడపడం ఒక గర్వకారణంగా భావించేవాళ్లం. ఇప్పుడు అదే సంస్థను ఏపీకి తీసుకురాగలిగాం. రాష్ట్రంలో రోజుకో ఒప్పందం, వారానికో శంకుస్థాపన చేసుకునే స్థాయికి చేరుకున్నాం. ఇప్పటికే రూ.23 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నాం. ఇవి సాకారమైతే 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు ఏపీకి వచ్చాయి. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లోనూ ముందుకు దూసుకెళ్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

ఫైళ్లు కాదు.. ఫలితాలు కదలాలి

పాలనలో వేగం, జవాబుదారీతనం అత్యంత కీలకమని సీఎం ఉద్ఘాటించారు. "స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది కేవలం నినాదానికే పరిమితం కారాదు. 'ఫైల్స్ షుడ్ నాట్ మూవ్... రిజల్ట్స్ షుడ్ మూవ్' (ఫైళ్లు కాదు, ఫలితాలు కదలాలి) అనేదే మన విధానం కావాలి. ప్రజల నుంచి వచ్చిన ఆర్థికేతర ఫిర్యాదులను 100 శాతం పరిష్కరించాల్సిందే" అని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బాగా పనిచేసిన చోట ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా పనిచేయాలని సూచించారు. "ఆఫీస్ చెప్పేది డేటా మాత్రమే, క్షేత్రస్థాయికి వెళ్తేనే అసలు నిజం తెలుస్తుంది (ఆఫీస్ టెల్స్ యూ డేటా... ఫీల్డ్ టెల్స్ యూ ట్రూత్). అందుకే కార్యదర్శులు 3 రోజులు, విభాగాధిపతులు 6 రోజులు, కలెక్టర్లు 8 రోజులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలి" అని ఆయన స్పష్టం చేశారు. జిల్లాల మధ్య అభివృద్ధిలో ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని, ఒక జిల్లాలో అమలు చేసిన ఉత్తమ పద్ధతులను మిగతా జిల్లాల్లోనూ అమలు చేయాలని, ఆయా కలెక్టర్లను నోడల్ ఆఫీసర్లుగా నియమిస్తామని ప్రకటించారు. పబ్లిక్ రిలేషన్స్ ఎంత ముఖ్యమో, పబ్లిక్ డెలివరీ కూడా అంతే ముఖ్యమని గుర్తుచేశారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు. నిలబెట్టవద్దని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఢిల్లీ వెళుతున్న క్రమంలో విమానాశ్రయం సమీపంలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. తాను వెళుతున్న క్రమంలో, ట్రాఫిక్ నిలిపివేయడంతో వాహనాలు పెద్ద ఎత్తున ఆగడంపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేశారు. తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని అన్నారు. కాన్వాయ్ వెళ్లే దారితో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలను కూడా ఆపేసి ప్రజలను ఇబ్బంది పెట్టడమేమిటని ప్రశ్నించారు. అలా చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఆంధ్ర.. 'కూల్' క్యాపిటల్!

దిగ్గజ సంస్థ 'క్యారియర్' ఏసీ తయారీ యూనిట్‌కు ఆ సంస్థ చైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్.గిట్లిన్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. క్యారియర్.. ప్రపంచంలోనే కూలింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన సంస్థగా పేర్కొన్నారు. ఆధునిక ఎయిర్ కండిషనింగ్‌ను ఆవిష్కరించడం నుంచి 50 బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన గ్లోబల్ శక్తిగా ఎదగడం వరకు ఈ సంస్థ ఎప్పుడూ ఆవిష్కరణల్లో ముందువరుసలో నిలిచిందన్నారు. రాష్ట్రంలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 3 వేల ఉద్యోగాలు కల్పించనుందని తెలిపారు. క్యారియర్ రావడం.. మన రాష్ట్రం, మన ఎకోసిస్టమ్, మన ముఖ్యమంత్రి విజన్ పట్ల దానికి ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. క్యారియర్‌తో తమకు ఎమోషనల్ కనెక్షన్ ఉందని చెప్పారు. 'మా ఫస్ట్ ఏసీ.. క్యారియర్ కంపెనీదే. చంద్రబాబు తన గదిలో 17 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతను ఇష్టపడతారు' అని అన్నారు. లోకేశ్ ఇంకా ఏం చెప్పారంటే..రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటు ప్రారంభం మాత్రమే.. డేటా సెంటర్ పరికరాల తయారీలో అగ్రగామిగా నిలవాల్సిన అవసరం ఉంది. ఈ డేటా సెంటర్ల నిర్మాణం, పవర్ ఏఐలో ప్రపంచవ్యాప్తంగా పెద్ద పోటీ నడుస్తోంది. ఏపీ ఇప్పటికే ముందంజలో ఉంది. అయితే మనం డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడం మాత్రమే కాకుండా వాటిని నడిపించే వ్యవస్థలను కూడా నిర్మించాలి. ప్రతి డేటా సెంటర్‌కు అడ్వాన్స్‌డ్ కూలింగ్ సిస్టమ్స్ హై-ఎఫిషియన్సీ చిల్లర్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, కంట్రోల్ సిస్టమ్స్, ప్రెసిషన్ మాన్యుఫాక్చరింగ్ అవసరం. మనం ఈ పరికరాల తయారీతో పాటు కీలక సరఫరాదారులుగా మారితే.. అది దేశానికి గొప్ప వ్యూహాత్మక ప్రయోజనంగా మారుతుంది. విశాఖలో ఏఐ డేటా సెంటర్ల నుంచి.. రాష్ట్రవ్యాప్తంగా తయారీ కేంద్రాల వరకు తొలి పూర్తిస్థాయి ఎకోసిస్టమ్ నిర్మించడమే మా లక్ష్యం. ఈ ఎకో సిస్టమ్‌లో డేటా సెంటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పునరుత్పాదక ఇంధనం, కూలింగ్, థర్మల్ మేనేజ్‌మెంట్, కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్, స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ఉంటాయి. ఎకోసిస్టమ్‌లో భాగంగానే క్యారియర్ ఏపీని ఎంచుకుంది. మా రాష్ట్రాన్ని ఎంచుకున్నందుకు ధన్యవాదాలు. ఇది ప్రారంభం మాత్రమే. ఈ సంస్థ ఇక్కడ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను కూడా ఏర్పాటుచేయాలని కోరుకుంటున్నాను. క్యారియర్ ప్లాంట్ ద్వారా భారతదేశ హీటింగ్, వెంటిలేషన్-ఎయిర్‌కండిషనింగ్ (హెచ్‌వీఏసీ) తయారీ బలపడుతుంది. దిగుమతులపై ఆధారపడడం తగ్గుతుంది. బలమైన స్థానిక సప్లయ్ చైన్ ఏర్పడుతుంది. తదుపరితరం డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు బలం చేకూరుతుంది. శ్రీసిటీలో తమ సంస్థకు ఇది చరిత్రాత్మక ఘట్టమని క్యారియర్ ఇండియా ఎండీ సుందరేశన్ నారాయణ్ చెప్పారు. క్యారియర్ బ్రాండ్‌ను తదుపరిస్థాయికి తీసుకెళ్తామని.. 40 ఏళ్లుగా ఇండియాలో తమ సంస్థ ఉందని.. మరో 40 ఏళ్లు నడిచేందుకు క్యారియర్స్‌కు సంబంధించిన అన్నిరకాల ఉత్పత్తులను ఇక్కడ తయారు చేయబోతున్నామని తెలిపారు. దేశ భవిష్యత్‌కు ఏపీ కీలకంగా మారనుందన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం బిజినెస్ ఫ్రెండ్లీగా ఉందని, స్వర్ణాంధ్ర-2040లో క్యారియర్ కూడా భాగస్వామి కానుందని చెప్పారు. సీఈవో డేవిడ్ గెట్లిన్ మాట్లాడుతూ.. తమ సంస్థ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వ సహకారం మరువలేనిదన్నారు. ఇండియాలో ఉన్నంతగా క్యారియర్ వృద్ధి మరే దేశంలోనూ లేదని తెలిపారు. సంస్థ ప్రతినిధులు లోకేశ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్యారియర్ ప్రతినిధులు మైకేల్ ఎల్.గియర్జెస్, మైక్ డుయిజర్, నాదియా విల్లెనెవ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు. శ్రీసిటీ ఇండస్ట్రియల్ పార్క్ మాత్రమే కాదు.. గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్. ఇది 8500 ఎకరాల్లో విస్తరించి ఉంది. 31 దేశాల నుంచి 250కి పైగా కంపెనీలు శ్రీసిటీలో ఉన్నాయి. ఇక్కడి నుంచి 6 బిలియన్ డాలర్లకు పైగా విలువైన ఎగుమతులు జరుగుతున్నాయి. 70 వేల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారు. వీరిలో సగం మంది మహిళలే. ఆటోమొబైల్స్ నుంచి ఎలక్ష?ట్రనిక్స్‌వరకు.. ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి ప్రిసిషన్ ఇంజనీరింగ్ వరకు శ్రీసిటీ మేకిన్ ఇండియా, మేడిన్ ఆంధ్రప్రదేశ్‌కు ఉత్తమ నమూనాగా నిలుస్తోంది. ఈ రోజు మరో గొప్ప ఘనతను ఖాతాలో వేసుకుంది. అందరూ ఏపీనే ఎందుకు ఎంచుకుంటున్నారని అడుగుతున్నారు. ఇందుకు మూడు కారణాలున్నాయి. మొదటిది.. అద్భుతమైన ట్రాక్ రికార్డ్, అనుభవం ఉన్న ముఖ్యమంత్రి, కసితో పనిచేసే యూత్ టీమ్. రెండోది.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఒక్క జూమ్ కాల్‌తోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ వచ్చింది. మూడో కారణం.. రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు. భూకేటాయింపుల నుంచి అనుమతుల వరకు మీతో కలిసి ఉంటాం. ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్టు కాదు..

# కూటమి పాలనలో 'అన్నదాత' విలవిల.

మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పుష్కరాల్లో చంద్రబాబు షూటింగ్ పిచ్చికి 29 మంది బలికావడాన్ని గుర్తు చేస్తూ, ఇప్పుడు కూడా ఏర్పాట్లలో అశ్రద్ధ వహిస్తూ కేవలం మాక్ డ్రిల్స్ తో కాలక్షేపం చేస్తున్నారని, తక్షణమే పుష్కరాల నిర్వహణ, నిధులు పై మాస్టర్ ప్లాన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. వరి, మొక్కజొన్న, మామిడి ఇలా ఏ పంటకూ మద్దతు ధర లభించక రైతులు అయినకాడికి అమ్ముకుంటున్నారు. ఏటా రూ. 20 వేల పెట్టుబడి సాయం ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు, రెండేళ్లలో ప్రతి రైతుకు రూ. 40 వేలు బాకీ పడ్డారు. కేంద్ర సాయంతో కలిపి నేడు ప్రతి రైతు ఖాతాలో రూ. 52 వేలు జమ

కావాల్సి ఉందని, కానీ ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదు. వైయస్ జగన్ హయాంలో పేదలకు అందజేసిన ఇళ్ల పట్టాలు, జగనన్న కాలనీలను కూటమి ప్రభుత్వం అటకెక్కించింది. గతంలో తాము ఇచ్చిన ఇళ్లను 'అగ్గిపెట్టెలు' అని విమర్శించిన చంద్రబాబు.. ప్రతి పేదవాడికి 2 నుండి 3 సెంట్ల స్థలం ఇస్తామన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదు. రాజమండ్రిలో 25 వేల మందికి కలెక్టర్ చేతుల మీదుగా ఇచ్చిన పట్టాలను ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదు. కనీస మౌలిక సదుపాయాలు లేక టిడ్కో ఇళ్లు ఖాళీగా ఉన్నాయని, లబ్ధిదారులపై ఈఎంఐల భారం వేయడం దారుణం. టిడ్కో ఇళ్ల కోసం ధర్నాలు చేస్తున్నారు. ఒకవైపు టిడ్కో ఇళ్లకు కనీస మౌలిక సదుపాయాలు అందించలేదు.. వాటి కోసం లబ్ధిదారులు ధర్నాలు చేస్తుంటే మరోవైపు వారికి ఈఎమ్ఐలు మొదలుకావడంతో ఆందోళన చెందుతున్నారు. చాలా చోట్ల టిడ్కో ఇళ్లు ఖాళీగా ఉన్నాయి. కారణం కనీస మౌలిక సదుపాయాలు కల్పించని దౌర్భాగ్య పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉంది. ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమే. ఏ రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఉండే అవకాశం లేదు. మరో కీలకమైన అంశం రాజమండ్రి పుష్కరాలకు సంబంధించి సరిగ్గా ఏడాది కాలం ఉంది. ఈ నేపథ్యంలో ఎస్పీతో పాటు అధికారులు మాక్ డ్రిల్లింగ్ చేశారు. క్రౌడ్ మేనేజిమెంట్ పై మాక్ డ్రిల్లింగ్ చేశారా? భక్తులు ఎక్కువగా వస్తే షూటింగ్ ఎలా చేయాలన్నదానిపై మాక్ డ్రిల్లింగ్ చేశారా? కారణం గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఆయన పబ్లిసిటీ కోసం ప్రజలను జమ చేసి.. షూటింగ్ చేసినప్పుడు తొక్కిసలాటలో 29 మంది చనిపోయారు. పుష్కరఘాట్ ప్రాంతానికి భక్తులు ఎక్కువ సంఖ్యలో అక్కడకే వస్తారు.

# అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటా

ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, తన రాజకీయ ప్రస్థానం, పార్టీ తీసుకున్న నిర్ణయాలపై వివరిస్తూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఒకానొక దశలో కన్నీళ్లు ఆపుకోలేక, ప్రెస్ మీట్‌ను మధ్యలోనే ముగించి అక్కడి నుంచి వెళ్లిపోవడం చర్చనీయాంశమైంది. పార్టీ పట్ల తనకున్న నిబద్ధతను చాటుకుంటూ, అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా తాను శిరసావహించి కట్టుబడి ఉంటానని వర్మ స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలోనూ పార్టీ ప్రయోజనాలే పరమావధిగా పనిచేయాలని హైకమాండ్ సూచించిందని, అప్పటి నుంచి తాను నిరంతరం పార్టీ బలోపేతం కోసమే శ్రమించానని గుర్తుచేశారు. తాను ఎప్పుడూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేయలేదని, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా బాధ్యతలు నిర్వర్తించానని ఆయన భావోద్వేగంతో వివరించారు. పిఠాపురం నియోజకవర్గంలో కూటమి పక్షాల మధ్య ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయం చేసుకునేందుకు ఒక ప్రత్యేక కమిటీని వేయాలని తానే స్వయంగా మంత్రి నారా లోకేష్‌ను కోరినట్లు వర్మ వెల్లడించారు. తనను సంప్రదించిన తర్వాతే అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చివరిగా.. పిఠాపురం టీడీపీ శ్రేణులకు ఆయన కీలక సూచనలు చేశారు. పార్టీ సభ్యులందరూ అధిష్టానం జారీ చేసిన ఆదేశాల మేరకు నడుచుకోవాలని, కూటమి విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వర్మ కన్నీటి పర్యంతమవ్వడంతో అక్కడ ఉన్న కార్యకర్తలు కూడా కొంత ఆవేదనకు లోనయ్యారు. రాబోయే రోజుల్లో పిఠాపురం రాజకీయాల్లో వర్మ పాత్ర ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పిఠాపురం నియోజకవర్గంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను ఆ బాధ్యతల నుంచి అధిష్టానం తప్పించింది. ఈ నిర్ణయం స్థానిక రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు త్వరలోనే ఒక ప్రత్యేక కమిటీని నియమించనున్నట్లు తెలుస్తోంది. ఈ కమిటీ ఏర్పాటుపై టీడీపీ అధిష్టానం కసరత్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే వర్మ పిఠాపురంలోని పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తనను ఇంఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించడంపై స్పందిస్తూ, . పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.

# నిడదవోలుకు ఆధ్యాత్మిక శోభ.. ఆలయాల అభివృద్ధికి భారీ ఊతం

ఆలయాల్లో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఆ వివరాలను మంత్రి గురువారం వెల్లడించారు. ఇక సామాజికంగా వెనుకబడిన వర్గాల కాలనీల్లో భక్తి వాతావరణాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీవాణి ట్రస్ట్ నిధుల ద్వారా భజన మందిరాల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ కార్యక్రమం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో ఆధ్యాత్మిక కార్యకలాపాలకు ప్రత్యేక వేదికలు సిద్ధం కానున్నాయి. అభివృద్ధి ప్రణాళికలో భాగంగా పెరవలి మండలంలోని నడుపల్లి గ్రామంలో ఉన్న శ్రీ దుర్గామాత ఆలయ అభివృద్ధికి స్థలం, నిధులు కేటాయించగా.. మల్లేశ్వరం గ్రామంలోని శ్రీ వినాయక స్వామి ఆలయానికి కూడా ప్రత్యేక నిధులు మంజూరయ్యాయి. అలాగే ఉండ్రాజవరం మండలంలోని పాలంగి గ్రామంలో ఉన్న శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి అవసరమైన భూమి, ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వం ఆమోదించింది. ఈ చర్యలతో గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల రూపురేఖలు మారనున్నాయి. రాబోయే గోదావరి పుష్కరాలు నాటికి నియోజకవర్గంలోని ప్రధాన పుణ్యక్షేత్రాలన్నింటినీ సర్వాంగసుందరంగా తీర్చిదిద్దేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. భక్తులకు దర్శనం, పార్కింగ్, తాగునీరు, విశ్రాంతి వసతులు, పరిశుభ్రత వంటి అంశాల్లో అత్యుత్తమ సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారించినట్లు వెల్లడించారు. ఆగమ శాస్త్ర నియమాలకు అనుగుణంగా, సంప్రదాయాలకు భంగం కలగకుండా నిర్మాణాలు చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేసి భక్తులకు అంకితం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ నిర్ణయాలతో నిడదవోలు నియోజకవర్గం ఆధ్యాత్మిక పర్యాటకంగా మరింత గుర్తింపు పొందే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలకు వస్తే, వారాల తరబడి అక్కడే పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందన్నారు. సకాలంలో కొనుగోళ్లు జరపాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ విషాదం చోటుచేసుకుందన్నారు. వానొస్తే తడవకుండా టార్పాలిన్లు కప్పే క్రమంలో గోడలు కూలి, షెడ్లు పడి రైతన్నలు ప్రాణాలు పోగొట్టుకున్నారు. క్వింటాలు ధాన్యానికి కనీస మద్దతు ధర, మండీ హమాలీ ఖర్చులు, రవాణా ఛార్జీలు, ఐకేపీ సెంటర్లు, రైతు సంఘాలు, మార్కెట్ యార్డులకు కమీషన్, గోడౌన్లకు ఛార్జీలు, ప్రభుత్వ అధికారులకు ఛార్జీలు, వడ్ల బస్తాలకు, గన్నీ బ్యాగులకు ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసేందుకు బాధ ఏమిటని రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండించి కల్లాలకు తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా బాధ్యతారహితంగా వ్యవహరించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ సర్కారు కళ్లు తెరిచి యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి. చనిపోయిన రైతుల కుటుంబాలకు వెంటనే భారీ పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అన్నదాతల ప్రాణాలతో చెలగాటం ఆడితే ప్రజలు ఈ సర్కారును క్షమించరని హెచ్చరించారు. రైతు బతికితేనే దేశం బతుకుతుందనే సత్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా బీజేపీని ప్రజలు ఆదరిస్తున్నారని, తెలంగాణలో కూడా బీజేపీకి సానుకూల పవనాలు వీస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

## పోలీస్ ప్రజల మధ్య విశ్వాసం పెరగాలి

బిజేపీ నాయకులు




**నాగర్ కర్నూల్ ప్రతినిధి మే 7 సీమ కిరణం న్యూస్):** లింగాల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా ఎస్.హెచ్.ఓగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ చంద్రకాంత్ ను బీజేపీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజలకు పోలీస్ శాఖపై మరింత విశ్వాసం పెరిగేలా పనిచేయాలని నూతన ఎస్.హెచ్.ఓ చంద్రకాంత్ అభినందనలు తెలియజేశారు. నూతన ఎస్.హెచ్.ఓ చంద్రకాంత్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గువ్వని నవీన్, బీజేవైఎం మండల అధ్యక్షులు అతినారపు సాయి సాగర్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి హేమంత్ కుమార్, బీజేపీ నాయకులు యాదవ రెడ్డి, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన భద్రాచలం డివిజనల్ అటవీ శాఖ అధికారి

ఎఫ్ డి ఓ సుజాత, సెక్షన్ ఆఫీసర్ కృష్ణయ్య





**ములుగు ప్రతినిధి మే 7 సీమ కిరణం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఫారెస్ట్ ఆఫీస్ లో ఏసీబీ దాడులు 3.5 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కిన భద్రాచలం డివిజనల్ అటవీ అధికారి ( ఎఫ్ డి ఓ )సుజాత,సెక్షన్ ఆఫీసర్ కృష్ణయ్య,చర్ల మండలం పుసుగుప్ప ప్రాంతంలో కొత్తగా రోడ్డు వేస్తుండగా అటవీ శాఖ కి సంబంధించిన కొన్ని చెట్లు దెబ్బతిన్నాయి,ఈ విషయాన్ని సాకుగా చూపించి,సదరు కాంట్రాక్టర్ మీద కేసు నమోదు చేయకుండా ఉండాలి అంటే 10లక్షలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు,సదరు కాంట్రాక్టర్ ఏసీబీ నీ ఆశ్రయించటం తో డీఎస్పీ వై.రమేష్ స్పందించి భద్రాచలం ఫారెస్ట్ ఆఫీస్ లో 3.5లక్షలు లంచం తీసుకుంటూ ఉండగా రెడ్ హ్యాండెడ్ గాపట్టుకున్నారు,ప్రస్తుతం ఏసీబీ అధికారులు కార్యాలయం లో సోదాలు నిర్వహిస్తూ రికార్డులను పరిశీలిస్తున్నారు.

## నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన సర్పంచ్ డి రమ్య



**ములుగు ప్రతినిధి మే 7సీమ కిరణం న్యూస్):** వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సనుగొండ పోతురాజు సతీమణి వార్డు మెంబర్ సనుగొండ పార్వతి ఏకైక పుత్రిక సౌమ్య సాయి కిరణ్ నూతన దంపతుల వివాహానికి హాజరై అక్షంతలు వేసి ఆశీర్వదించిన, తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షులు డర్ర దామోదర్, వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు బోగట కళ్యాణ్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కొప్పుల మల్లయ్య, గగూరి కిట్టు బొగట వంశి తదితరులు పాల్గొన్నారు.

## సమర్దవంతంగా సేవలు అందించటమే ప్రభుత్వముఖ్యలక్ష్యంయలవరు గ్రామంలో గ్రామ సభ ప్రజా సమస్యల పరిష్కారంపై ఆర్డీవో దిశానిర్దేశం




**రేపల్లె, మే 07, సీమ కిరణం న్యూస్):** ప్రజలకు సమర్థవంతంగా పారదర్శక సేవలు అందించడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని రేపల్లె ఆర్డీవో బి శ్రీదేవి పేర్కొన్నారు. అమర్తలూరు మండలం యలవరు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఒక నెల–ఒక వారం–నాలుగు సందర్శనాలు" కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) శ్రీమతి బి. శ్రీదేవి హాజరై ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను అధికారులు ప్రాధాన్యతతో స్వీకరించి వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా రీసర్వేకు సంబంధించిన ఫిర్యాదులను నిర్దిష్టంగా మొదటి వారం నుంచి నాలుగో వారం లోపల పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏదైనా సమస్యను పరిష్కరించలేని పరిస్థితి తలెత్తినప్పుడు, దాని కారణాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయడం అవసరమని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ గ్రామ సభలో అమర్తలూరు తహసీల్దార్, వీఆర్వోలు, స్వర్ణ గ్రామ అవార్డు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

# డోన్ లో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోట్ల







**డోన్ టౌన్, మే 07,(సీమ కిరణం న్యూస్) :** ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి సూచించారు. గురువారం డోన్ పట్టణంలోని రోకలిబండసత్రం మరియు పాతపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రుల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల నిల్వలు, పారిశుధ్య పరిస్థితులు, వైద్య పరికరాల వినియోగం, సిబ్బంది హాజరు మరియు విధుల నిర్వహణ తదితర అంశాలను ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి విభాగాన్ని సందర్శిస్తూ రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న చికిత్స, వైద్య సేవల నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది రోగులు వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేయగా, మరికొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రోగుల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే, ఆసుపత్రుల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని వైద్య అధికారులకు సూచించారు. అత్యవసర మందులు, పరీక్షా సదుపాయాలు మరియు ఇతర మౌలిక వసతులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పేద మరియు సాధారణ ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడుతున్నందున వారికి మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. ఆసుపత్రుల పరిశుభ్రతపై కూడా ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రోగులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగేలా సేవలు అందించాలని, ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే అదనపు సదుపాయాల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలతో ఆసుపత్రి సిబ్బంది అప్రమత్తమయ్యారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల







**డోన్ టౌన్, మే 07,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలో అమ్మ హోటల్, సెగు టాకీస్ ప్రాంతంలో ,రైల్వే స్టేషన్ మార్గంలో గురువారం రోజు డోన్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో చల్లివేంద్రం ప్రారంభోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై చల్లివేంద్రాన్నిప్రారంభించారు.ప్రజలకు తాగునీటి సౌకర్యం అందించడం అత్యవసరమని తెలిపారు. వేసవి తీవ్రత దృష్ట్యా ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు.

# నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయకుండా ఉద్యోగాలకై నోటిఫికెషన్స్ వేయాలి

ములుగు జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడర్ ను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

ఆనగంటి వెంకటేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**ములుగు ప్రతినిధి మే 7 సీమ కిరణం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటికి నోటిఫికెషన్స్ వేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ములుగు జిల్లా కమిటీ సమావేశం ఏటూరునాగారం మండలకేంద్రంలో నిర్వహించడం జరిగింది, సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ,,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు నిరుద్యోగులందరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని జాబ్ క్యాలెండర్ ప్రకటించి నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో యూత్ డిక్లరేషన్ ని ప్రకటించడం జరిగింది, జాబ్ క్యాలెండర్ నామమాత్రంగా ప్రకటించినా ఇప్పటివరకు ఆ జాబ్ క్యాలెండర్ ప్రకారం ఏ ఒక్క నోటిఫికేషన్ వెయ్యలేదని అన్నారు,సమగ్రమైన వివరాలతో పూర్తి సమాచారంతో జాబ్ క్యాలెండర్ను ప్రకటించి ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వేయాలి,అదేవిధంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే అంతవరకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 4000 రూపాయలు ఇవ్వాలి, అదేవిధంగా స్వయం ఉపాధి రుణాలపై రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించి లబ్ధిదారులకు రుణాలు మంజూరుచేయడంలేదు,దరఖాస్తులకే పరిమితం కాకుండా అర్హులైన నిరుద్యోగ యువత అందరికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా ములుగు జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడర్ ను ఏర్పాటు చేసి జిల్లాలో ఉన్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు,రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతకు గతంలో ఇచ్చిన 46 ఏళ్ళ గరిష్ట వయో పరమితిని కొనసాగించి జాబ్ నోటిఫికెషన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, బి.నరేష్,జిల్లా ఉపాధ్యక్షుడు లాజర్, మహేందర్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## 20 ఏళ్ల అప్పు 10 ఏళ్లలోనే క్లోజ్..

## రూ.30 లక్షలు ఆదా చేసే అద్భుతమైన ట్రిక్..!



మీరు బ్యాంకు నుంచి గానీ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల నుంచి గానీ హోమ్‌లోన్ తీసుకుని ఏళ్ల తరబడి ఈఎంఐలు కడుతూ ఇబ్బందులు పడుతున్నారా..? మీ హోమ్ లోన్‌ను 20 ఏళ్ల అప్పు కేవలం10 ఏళ్లలోనే క్లోజ్ చేసే మార్గాలు ఉన్నాయి. అంతేకాదు.. ఏకంగా రూ.30 లక్షలు ఆదా చేసే అద్భుతమైన ట్రిక్స్ గురించి తెలుసుకుందాం.. అనేది ప్రతి ఒక్కరి జీవిత కల. కానీ, ఆ కల కోసం తీసుకునే హోమ్ లోన్ సుమారు 20 నుండి 25 ఏళ్ల పాటు మనల్ని రుణగ్రస్తులుగా మారుస్తుంది. మనం తీసుకున్న అసలు మొత్తం కంటే వడ్డీ రూపంలోనే బ్యాంకుకు రెండింతలు చెల్లించాల్సి వస్తుంది. అయితే, సరైన ఆర్థిక ప్రణాళికతో ఈ వడ్డీ భారాన్ని భారీగా తగ్గించుకోవచ్చు.

### వడ్డీ మాయాజాలం: ఫ్రంట్-లోడింగ్ అంటే ఏమిటి?

హోమ్ లోన్ తీసుకున్న మొదటి 5 నుండి 7 సంవత్సరాలు అత్యంత కీలకమైనవి. దీనిని 'ఫ్రంట్-లోడింగ్' అంటారు. అంటే, మీరు కట్టే ప్రతి ఈఎంఐ లో ఎక్కువ భాగం వడ్డీకే పోతుంది, అసలు మాత్రం చాలా తక్కువగా తగ్గుతుంది. ఉదాహరణకు మీరు రూ.50,000 ఈఎంఐ కడుతుంటే అందులో దాదాపు రూ.40,000 వడ్డీకే వెళ్తుంది. దీనివల్ల లోన్ కాలపరిమితి ముగిసేసరికి మీరు తీసుకున్న అప్పు కంటే చాలా ఎక్కువ మొత్తాన్ని బ్యాంకుకు సమర్పించుకుంటారు. మీ లోన్ కాలాన్ని సగానికి తగ్గించడానికి ఉన్న అత్యంత ప్రభావవంతమైన మార్గం వార్షిక టాప్-అప్. ప్రతి ఏటా మీ జీతం పెరిగినప్పుడు, మీ ఈఎంఐ మొత్తాన్ని కూడా 5% నుండి 10% పెంచుకుంటూ పోవాలి.

**ఉదాహరణకు:** మీరు 9% వడ్డీతో రూ.50 లక్షల లోన్‌ను 20 ఏళ్ల కాలపరిమితికి తీసుకుంటే మీరు చెల్లించాల్సిన మొత్తం వడ్డీ సుమారు రూ.58 లక్షలు అవుతుంది.

సింపుల్ ట్రిక్: అదే ఈఎంఐని ప్రతి సంవత్సరం కేవలం 10% పెంచుకుంటూ వెళ్తే, అదే లోన్‌ను కేవలం 10 సంవత్సరాల్లోనే పూర్తి చేయవచ్చు. దీనివల్ల మీకు సుమారు రూ.30 లక్షల వడ్డీ ఆదా అవుతుంది.

### మొదటి 5 ఏళ్లలోనే అదనపు చెల్లింపులు

లోన్ తీసుకున్న తొలి ఐదేళ్లలో చేసే అదనపు చెల్లింపులు (గాతీవ-జుఖుఎవవత్ం) అసలు మొత్తాన్ని వేగంగా తగ్గిస్తాయి. అసలు తగ్గితే, దానిపై పడే వడ్డీ కూడా గణనీయంగా తగ్గుతుంది. సంవత్సరానికి కనీసం ఒక అదనపు ఈఎంఐని చెల్లించడం వల్ల కూడా మీ లోన్ భారం త్వరగా తగ్గుతుంది. ఇలా ఆదా చేసిన లక్షలాది రూపాయలను మీ పిల్లల చదువులకో లేదా మీ రిటైర్మెంట్ కోసమో ఉపయోగించుకోవచ్చు. 20 ఏళ్ల పాటు అప్పుల ఊబిలో ఉండటం కంటే, ప్రారంభంలో కొంచెం అదనంగా కష్టపడి ఈఎంఐని పెంచుకోవడం ద్వారా త్వరగా ఆర్థిక స్వేచ్ఛను పొందవచ్చని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

## డీమార్ట్‌లో ధరలు అంత తక్కువగా ఎందుకుంటాయి..?

## సామాన్యుడి షాపింగ్ అడ్డా వెనుక అసలు సీక్రెట్స్ ఇవే!




ఇతర కంపెనీల ఉత్పత్తులను తన షెల్ఫ్‌లో ఉంచడానికి డీమార్ట్ 'స్లాట్ ఫీజు' తీసుకుంటుంది. అలాగే సప్లయర్లకు త్వరగా పేమెంట్స్ చేస్తుంది. దీనివల్ల సప్లయర్లు డీమార్ట్‌కు మరిన్ని డిస్కౌంట్లు ఇస్తుంటారు. అందుకే సామాన్యులకు కావాల్సిన నిత్యవసరాల నుండి గృహోపకరణాల వరకు.. మధ్యతరగతి కుటుంబాలకు 'సూపర్ మార్కెట్' అనగానే ముందుగా గుర్తొచ్చే పేరు డీమార్ట్ (ఐమీఖతీ). ఒకప్పుడు కిరాణా దుకాణాలు లేదా హోల్‌సేల్ మార్కెట్లకు వెళ్లే సామాన్యులను సైతం తనవైపు తిప్పుకున్న ఈ సంస్థ, ఇతర బ్రాండ్ల కంటే తక్కువ ధరకు వస్తువులను ఎలా అందించగలుగుతోంది? దీని వెనుక ఉన్న వ్యూహాలేంటో ఇప్పుడు చూద్దాం.

1. సొంత బ్రాండ్ ఉత్పత్తుల మాయాజాలం

డీమార్ట్ సక్సెస్‌లో ప్రధాన పాత్ర పోషించేది వారి మార్కెట్లో దొరికే ప్రముఖ బ్రాండ్లతో పాటు డీమార్ట్ తన సొంత బ్రాండ్ పేరుతో పప్పులు, బియ్యం, నూనెలు, స్నాక్స్ మరియు క్లీనింగ్ లిక్విడ్స్‌ను విక్రయిస్తుంది. ఇతర బ్రాండ్లు అడ్వర్టైజ్‌మెంట్ల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తాయి. కానీ డీమార్ట్ తన వస్తువులకు ఎలాంటి ప్రచారం చేయదు. ఈ మిగిలిన ఖర్చును వినియోగదారులకు డిస్కౌంట్ రూపంలో (సుమారు 20% నుండి 40% వరకు) అందిస్తుంది.

2. 'ప్రీమియం' బ్రాండ్ పేరుతో దుస్తులు

కేవలం కిరాణా మాత్రమే కాదు, దుస్తుల విభాగంలో కూడా డీమార్ట్ "ప్రీమియం" అనే బ్రాండ్ పేరిట సొంత కలెక్షన్లను ఉంచుతుంది. ఇవి నాణ్యతలో బాగుండటమే కాకుండా, ఇతర బ్రాండెడ్ షోరూమ్‌ల కంటే చాలా తక్కువ ధరకు లభిస్తాయి.

3. బల్క్ పర్చేసింగ్

డీమార్ట్ వస్తువులను తయారీదారుల నుండి నేరుగా భారీ మొత్తంలో కొనుగోలు చేస్తుంది. ఇలా పెద్ద మొత్తంలో కొనడం వల్ల వారికి భారీగా డిస్కౌంట్ లభిస్తుంది. ఆ లాభాన్ని వినియోగదారులకు బదిలీ చేయడం ద్వారా ధరలను తగ్గిస్తుంది.

4. తక్కువ నిర్వహణ ఖర్చులు

డీమార్ట్ తన స్టోర్లను ఎక్కువగా నిరాడంబరంగా ఉంచుతుంది. ఖరీదైన డెకరేషన్లు, భారీ హోర్డింగ్‌ల జోలికి వెళ్లదు. అలాగే, చాలా చోట్ల సొంత భవనాలను కలిగి ఉండటం వల్ల అద్దె భారం తగ్గుతుంది. ఈ ఆదా అంతా కస్టమర్ల జేబుకే లాభాన్ని చేకూరుస్తుంది.

5. స్లాట్ ఫీజు, పేమెంట్ సైకిల్

ఇతర కంపెనీల ఉత్పత్తులను తన షెల్ఫ్‌లో ఉంచడానికి డీమార్ట్ 'స్లాట్ ఫీజు' తీసుకుంటుంది. అలాగే సప్లయర్లకు త్వరగా పేమెంట్స్ చేస్తుంది. దీనివల్ల సప్లయర్లు డీమార్ట్‌కు మరిన్ని డిస్కౌంట్లు ఇస్తుంటారు. అందుకే సామాన్యులకు కావాల్సిన నిత్యవసరాల నుండి గృహోపకరణాల వరకు 'చీప్ అండ్ బెస్ట్'గా అందించడంలో డీమార్ట్ అగ్రస్థానంలో నిలుస్తోంది. తక్కువ ధర, నాణ్యమైన వస్తువు అనే సూత్రమే డీమార్ట్‌ను దేశంలోనే మోస్ట్ సక్సెస్‌ఫుల్ రిటైల్ చైన్‌గా మార్చింది.

## అనంత్ అంబానీ చేతికి రూ.

## 12 కోట్ల వాచ్ఇందులో ప్రత్యేకతలేంటో తెలుసా?



ఈ వాచ్‌లోని ప్రధాన ఆకర్షణ ఏమిటంటే ఇందులో శివుడు ధ్యాన ముద్రలో కొలువై ఉండటం. శివుని విగ్రహంతో పాటు పవిత్రమైన "ఓం" గుర్తును కూడా ఇందులో చెక్కారు. ఇది భారతీయ ఆధ్యాత్మిక సంస్కృతిని, అత్యాధునిక సాంకేతికతను మేళవించిన అరుదైన డిజైన్. శివుని ధ్యాన ముద్ర పరమ శాంతికి, ఏకాగ్రతకు, అంతర్గత శక్తికి ప్రతీకగా భావిస్తారు.రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ కుటుంబం వారి విలాసవంతమైన జీవనశైలికి ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా, అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ ధరించిన ఒక అరుదైన వాచ్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రముఖ సంస్థ 'జాకబ్ అండ్ కో' రూపొందించిన "ఓపెరా గాడ్‌ఫాదర్ బాగుట్ శివ" వాచ్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

డిజైన్, అద్భుతమైన కళాఖండం:

ఈ వాచ్ కేవలం సమయాన్ని చూపే పరికరం మాత్రమే కాదు. ఇది ఒక అద్భుతమైన కళాఖండం. దీని ప్రత్యేకతలు ఇవే:

ధర: నివేదికల ప్రకారం, ఈ వాచ్ విలువ సుమారు రూ.12 కోట్లు ఉంటుందని అంచనా. వాచ్ బయటి భాగం 18 క్యారెట్ల రోజ్ గోల్డ్తో తయారు చేసి ఉంది. దీనిని మరింత అందంగా తీర్చిదిద్దడానికి 300 కంటే ఎక్కువ బాగుట్-కట్ వజ్రాలతో సహా మొత్తం 1,000 కంటే ఎక్కువ వజ్రాలను ఇందులో పొందుపరిచారు.

శాంతించిన బంగారం, వెండి ధరలు.. హైదరాబాద్‌లో తులం ధర ఎంతంటే..!

శివుని ధ్యాన ముద్ర ఆధ్యాత్మికత:

ఈ వాచ్‌లోని ప్రధాన ఆకర్షణ ఏమిటంటే ఇందులో శివుడు ధ్యాన ముద్రలో కొలువై ఉండటం. శివుని విగ్రహంతో పాటు పవిత్రమైన "ఓం" గుర్తును కూడా ఇందులో చెక్కారు. ఇది భారతీయ ఆధ్యాత్మిక సంస్కృతిని, అత్యాధునిక సాంకేతికతను మేళవించిన అరుదైన డిజైన్. శివుని ధ్యాన ముద్ర పరమ శాంతికి, ఏకాగ్రతకు, అంతర్గత శక్తికి ప్రతీకగా భావిస్తారు. అనంత్ అంబానీకి దైవచింతన ఎక్కువ అన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ వాచ్ ఆయన అభిరుచులకు, భారతీయ మూలాలకు అద్దం పట్టేలా ఉంది.

## ఈ దేశాల్లో ఒక్క రూపాయి కూడా ట్యాక్స్ కట్టాల్సిన పనిలేదు.. అన్నీ ఫ్రీనే..




భారతదేశంలో మనం సంపాదించే ఆదాయంపై ట్యాక్స్ అనేది ఉంటుంది. అయితే కొన్ని దేశాల్లో ట్యాక్స్ అనేది ఉంటుంది. ప్రపంచంలో ట్యాక్స్ ఫ్రీ దేశాలు చాలానే ఉన్నాయి. ఈ దేశంలోని ప్రజలు ఎలాంటి ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టాల్సిన పని లేదు. కానీ కొన్ని వ్యాపారాలపై మాత్రమే ట్యాక్స్‌లు ఉంటాయి. ఇక బహ్రెయిన్‌లో కూడా ట్యాక్స్ మినహాయింపులు ఉన్నాయి. 40 వేల డాలర్ల కంటే తక్కువ సంపాదించేవారికి ఎలాంటి ట్యాక్స్ ఉండదు. అంతకంటే ఎక్కువ సంపాదించేవారిపై 15 శాతం పన్ను విధిస్తారు. ఇక చమురు, గ్యాస్ కంపెనీలు, విదేశీ బ్యాంకులపై 40 శాతం పన్ను అనేది ఉంటుంది. ఇక బహామాస్ దేశంలో కూడా వ్యక్తిగత ఆదాయం, మూలధన లాభాలు, గిఫ్ట్‌లు, వారసత్వ ఆస్తులు అనేది పూర్తిగా రహితం. అయితే బహామాస్‌లో వస్తువులు, సేవలపై వ్యాట్, స్టాంప్ డ్యూటీ ఉంటుది. అలాగే మొనాకో దేశంలో ఇన్‌కమ్ ట్యాక్స్ అనేది సున్నా. అయితే కంపెనీలపై 10 శాతం పన్ను ఉంటుంది.

**1 / 5**

ఇక యూఏఐ అనేది కూడా జీరో ట్యాక్స్ ఫ్రీ దేశం. ఇక్కడి ప్రజలు ఎలాంటి వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం అనేది ఉండదు. ఇక ఒమన్ కూడా ట్యాక్స్ ఫ్రీ దేశమే. ఆదాయపు పన్ను నుంచి మినహాయింపులు ఉంటాయి. ఇక ఆస్తి, సంపద, మూలధన లాభాల నుంచి వచ్చే ఆదాయంపై ఎలాంటి పన్ను ఉండదు.




**2 / 5**

ఇక ఖతార్‌లో కూడా ఎలాంటి వ్యక్తిగత ఆదాయపు పన్ను, కార్పొరేట్ పన్ను అనేది ఉండదు. అయితే అన్ని వస్తువులు, సేవలపై 5 శాతం వ్యాట్ అనేది ఉంటుంది. ఇక కొన్ని కంపెనీలపై పన్నులు, సుంకాలు, నియంత్రణ రుసుంలు అనేవి ఉంటాయి. ఇక కువైట్‌లో కూడా ఎలాంటి వ్యక్తిగత ట్యాక్సులు ఉండవు. దిగుమతులపై కస్టమ్స్ సుంకాలు వంటి కొన్ని పరోక్ష పన్నులు ఉంటాయి.

**3 / 5**

దుబాయ్‌లో చాలా వ్యాపారాలపై ఎలాంటి పన్ను ఉండదు. ఇక డివిడెండ్లు, వడ్డీపై విత్ హోల్డింగ్, మూలధన లాభాలపై కూడా ఎలాంటి ట్యాక్స్ కట్టాల్సిన అవసరం ఉండదు. అయితే దుబాయ్‌లో చమురు కంపెనీలపై మాత్రం 55 శాతం పన్ను అమల్లో ఉంది. ఇక వీటిపై వ్యాట్స్, ఎక్స్ఛేంజ్ సుంకం, దిగుమతులపై కస్టమ్స్ సుంకాలు వంటివి కొన్ని పన్నులు, రుసుములు ఉన్నాయి.

**4 / 5**

ఇండియాలో మనం సంపాదించే ఆదాయంపై ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. ఇక వ్యక్తిగతంగా సంపాదించే ఆదాయంపైనే కాకుండా వ్యాపార సంస్థలు కూడా తమకు వచ్చే ఆదాయంపై ఆదాయపు పన్ను కట్టాల్సి ఉంటుంది. అయితే కేంద్ర ప్రభుత్వం కొన్ని ట్యాక్స్ మినహాయింపులు ఇస్తూ పన్ను చెల్లింపుదారులకు అనేక










ఊరట కలిగిస్తూ ఉంటుంది. కానీ కొన్ని దేశాల్లో అసలు ఇన్‌కమ్ ట్యాక్స్ అనేది ఉండదు. మీరు సంపాదించే ఆదాయంపై ఎలాంటి పన్ను కట్టాల్సిన పని లేదు. ఆ దేశాలు ఏంటంటే..?

## ఊహించని విధంగా పడిపోతున్న బంగారం,

## వెండి ధరలు వారం రోజుల్లోనే భారీ తగ్గుదల!




మీరు ఆభరణాలు కొనాలని లేదా వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే, ఈ తగ్గుదలను ఒక మంచి అవకాశంగా భావించవచ్చు. అయితే, అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ధరల్లో ఎప్పుడు ఏ మార్పు వస్తుందో చెప్పలేమని, అందుకే మార్కెట్‌ను నిశితంగా గమనిస్తూ నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..

గత కొన్నాళ్లుగా సామాన్యులకు చుక్కలు చూపిస్తున్న పసిడి, వెండి ధరలు ఒక్కసారిగా దిగివచ్చాయి. ఆకాశమే హద్దుగా పెరుగుతూ వచ్చిన ధరలు అనూహ్యంగా తగ్గడంతో కొనుగోలుదారులు, ముఖ్యంగా మహిళలు ఊపిరి పీల్చుకుంటున్నారు. గత వారం రోజుల్లో మార్కెట్‌లో చోటుచేసుకున్న ఈ భారీ మార్పుల వివరాలు ఇప్పుడు చూద్దాం.

### వెండి ధరలో భారీ క్షీణత:

వెండి ధరలో వచ్చిన మార్పు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ గణాంకాల ప్రకారం: కేవలం ఐదు రోజుల క్రితం (ఏప్రిల్ 20న) కిలో వెండి ధర రూ. 2,54,000 మార్కును దాటింది. అయితే, తాజాగా ఈ ధర ఏకంగా రూ. 2,44,321 కి పడిపోయింది. అంటే వారం తిరగకముందే కిలో వెండిపై సుమారు రూ. 9,679 మేర ధర తగ్గింది.

### బంగారం ధర ఎంత తగ్గింది?

వెండి బాటలోనే బంగారం కూడా పయనిస్తోంది. పెళ్లిళ్ల సీజన్ నడుస్తున్న వేళ ఈ తగ్గుదల కొనుగోలుదారులకు కొంత ఊరటనిస్తోంది. ఏప్రిల్ 20న 10 గ్రాముల బంగారం ధర రూ. 1,54,000 వద్ద ఉండగా.. ప్రస్తుతం అది రూ. 1,52,700 కి చేరుకుంది. అంటే తులం బంగారంపై సుమారు రూ. 1,300 వరకు ధర తగ్గింది.

### ధరలు తగ్గడానికి కారణాలేంటి?

మార్కెట్ నిపుణుల విశ్లేషణ ప్రకారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణాలు ఇవే: డాలర్ బలం: అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ బలం పెరగడం వల్ల విలువైన లోహాల ధరలపై ప్రభావం పడింది. ధరలు గరిష్ట స్థాయికి చేరడంతో పెట్టుబడిదారులు లాభాలను స్వీకరించడం (గావశ్రీశ్రీఅఅస్త్ర) ప్రారంభించారు. అంతర్జాతీయంగా నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతలు కొంత మేర సద్దుమణగడం కూడా ధరలు తగ్గడానికి ఒక కారణం.

### కొనుగోలుకు ఇది సరైన సమయమేనా?

మీరు ఆభరణాలు కొనాలని లేదా వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే, ఈ తగ్గుదలను ఒక మంచి అవకాశంగా భావించవచ్చు. అయితే, అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ధరల్లో ఎప్పుడు ఏ మార్పు వస్తుందో చెప్పలేమని, అందుకే మార్కెట్‌ను నిశితంగా గమనిస్తూ నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## రూ.17 వేల ఎయిర్ కూలర్ కేవలం

## రూ.9,289కే ఈ ఆఫర్ మిస్ కావద్దు!

ఎండల తీవ్రత కారణంగా తెలుగు రాష్ట్రాల్లో వేడి తీవ్రత పెరిగిపోతోంది. ఏపీ, తెలంగాణ, హైదరాబాద్‌లో ఎక్కువ ఎండలే ఉంటాయి. ఉష్ణోగ్రతలు అత్యధికం అవుతాయి. మనకు పెద్ద కూలర్లు అవసరం అవుతాయి. అందువల్ల ఈ కూలర్ బెటర్. దీనికి ఉన్న ఫ్యాన్‌కి 4 అల్యూమినియం బ్లేడ్లు ఉన్నాయి. అవి ఒక్కోటీ 17 అంగుళాల సైజ్ ఉన్నాయి.. తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్, ఏపీలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. ఇలాంటి సమయంలో ఇంట్లో ఏసీ లేకపోయినా, శక్తివంతమైన కూలర్ ఉంటే హాయిగా నిద్రపోవచ్చు. ప్రస్తుతం నూావాూ× ఎష్ట్రబఅఎవతీ అనే డెసెర్ట్ కూలర్‌పై భారీ డిస్కౌంట్ లభిస్తోంది.

### ముఖ్యమైన ఫీచర్లు ఇవే:

భారీ వాటర్ ట్యాంక్: ఇందులో 100 లీటర్ల ట్యాంక్ ఉంది. అంటే ఒక్కసారి నీరు నింపితే రాత్రంతా హాయిగా నిద్రపోవచ్చు. మధ్యలో నీరు పోయాల్సిన పని ఉండదు.

పవర్‌ఫుల్ ఫ్యాన్: దీనికి 17 అంగుళాల సైజున్న 4 అల్యూమినియం బ్లేడ్లు ఉన్నాయి. ఇవి గాలిని దాదాపు 15 అడుగుల దూరం వరకు విసురుతాయి.

హనీకోంబ్ ప్యాడ్స్: 3 వైపులా హనీకోంబ్ ప్యాడ్స్ ఇవ్వడం వల్ల దుర్వాసన రాదు. గాలి చల్లగా వస్తుంది. వీటిని క్లీన్ చేయడం కూడా సులభం.

ఆటో స్వింగ్: గాలి గదిలోని అన్ని మూలలకు సమానంగా అందేలా ఇందులో ఆటో స్వింగ్ ఫీచర్ ఉంది.

హెవీ డ్యూటీ మోటార్: ఇందులో 32ఎఎ హెవీ డ్యూటీ మోటార్ వాడారు. ఇది ఎక్కువ గంటలు పనిచేసినా వేడెక్కదు. కరెంటు బిల్లు కూడా తక్కువగా వస్తుందని కంపెనీ చెబుతోంది.

ఇది కూడా చదవండి: ఐమీఖతీ: డీమార్ట్‌లో ధరలు అంత తక్కువగా ఎందుకుంటాయి..? సామాన్యుడి షాపింగ్ అడ్డా వెనుక అసలు సీక్రెట్స్ ఇవే!

ధర, ఆఫర్ వివరాలు:

ఈ కూలర్ అసలు ధర రూ. 16,990 కాగా, అమెజాన్‌లో 45% డిస్కౌంట్ తర్వాత కేవలం రూ. 9,289 కే లభిస్తోంది.

EMI ఆప్షన్: మీరు ఒకేసారి డబ్బులు కట్టలేకపోతే, నెలవారీ ఈఎంఐ పద్ధతిలో కేవలం రూ.327 నుండి ప్రారంభమయ్యే ప్లాన్లను ఎంచుకోవచ్చు.దీనికి ఒక సంవత్సరం వారంటీ ఉంది.

ఈ కూలర్‌కు అమెజాన్‌లో 4.1/5 రేటింగ్ ఉంది. కొన్నవారు పెట్టిన రివ్యూల ప్రకారం.. "డబ్బుకు తగిన విలువ (ఖుశ్రీబవ టశీతీ వీశీఅవవఎ)" అని చాలా మంది సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే,



ఆన్‌లైన్‌లో కొనేటప్పుడు మీ ప్రాంతంలో సర్వీస్ సెంటర్ ఉందో లేదో ఒకసారి చెక్ చేసుకోవడం మంచిది.

సాధారణంగా 70 లీటర్ల కూలర్లే మార్కెట్లో రూ.10 వేలకు పైగా ధర ఉంటున్నాయి. అలాంటిది 100 లీటర్ల భారీ కూలర్ రూ. 9,289 కే రావడం విశేషం. ఎండల నుండి ఉపశమనం కోసం ఒక మంచి కూలర్ కొనాలనుకునే వారికి ఇది బెస్ట్ డీల్ అని చెప్పవచ్చు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com